# విద్యార్థులు ర్యాగింగ్ చర్యలకు పాల్పడవద్దు..

## - రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15 (ప్రభన్యూస్) : విద్యార్థులు ర్యాగింగ్ చర్యలకు పాల్పడవద్దని రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ ఇంజనీరింగ్‌లో 2వ సంవత్సర విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్ విచ్చేసి ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే అనర్థాలను వెయ్యి మంది విద్యార్థులకు వివరించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు జూనియర్ల నుండి సీనియర్ల వరకు సత్సంబంధాలను పెంపొందించుకోవాలని కెరీర్‌కి ఉపయోగపడేలాగా చూసుకోవాలన్నారు. ర్యాగింగ్‌లో పాల్గొనడం వల్ల కలిగే అనర్థాలు, శిక్షలు, మరియు యాంటీ ర్యాగింగ్ చట్టం గురించి వివరించారు. అలాగే విద్యార్థులు మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజం పట్ల వగాహనతో ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ మోసాలకు గురికాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల సీఈవో పల్లా నీలిమా, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్ ఫాతిమా, అన్ని విభాగాల అధిపతులు, సీఐ చంద్రబాబు, అనురాగ్ సెట్ కన్వీనర్ డాక్టర్ మహీపతి శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సి. మల్లేష, పీఓలు పి. నవీన్, రసూల్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



అనురాగ్ విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే అనర్దాలను విద్యార్థులకు వివరిస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్




పోలీస్ కమీషనర్ మహేష్ భగవత్‌ను సన్మానించి జ్ఞాపికను బహూకరిస్తున్న అనురాగ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ సమీన్ ఫాతిమా

# ఉపాధ్యాయుల పదోన్నతలు, బదిలీ వేంటనే చేపట్టాలి



మాట్లాడుతున్న పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్

షాబాద్, సెప్టెంబర్ 15 (ప్రభన్యూస్): 317జీవో ద్వారా రంగారెడ్డి జిల్లా నుండి బలవంతంగా వెళ్లిన స్థానిక ఉపాధ్యాయులను తిరిగి తీసుకురావాలని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్టీయూ ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉద్యోగ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్పౌజ్ కేసుల విషయంలో పూర్వ రంగారెడ్డి జిల్లా 27 మండలాల ఉపాధ్యాయులను ఒకే దగ్గరికి చేర్చడం, 17జీవో ద్వారా రంగారెడ్డి జిల్లా నుండి బలవంతంగా వెళ్లిన స్థానిక ఉపాధ్యాయులను తిరిగి తీసుకురావాలని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, మండల బాధ్యులు ఆంజనేయులు, మొయినాబాద్ మండల అధ్యక్షులు బందయ్య, వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో రాణించాలంటే విషయ పరిజ్ఞానం ఎంతో ముఖ్యం




మాట్లాడుతున్న అనురాగ్ యూనివర్సిటీ చైర్మెన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## - అనురాగ్ యూనివర్సిటీ చైర్మెన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
## - అనురాగ్ యూనివర్సిటీలో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15 (ప్రభన్యూస్) : విద్యార్థి దశలో అన్ని విధాలా రాణించాలంటే వారికి విషయ పరిజ్ఞానం ఎంతో ముఖ్యమని అనురాగ్ యూనివర్సిటీ చైర్మెన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో మొదటి సంవత్సరం బీటెక్ కొత్త విద్యాసంవత్సరం 2022-2023 కోసం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి యూనివర్సిటీ చైర్మెన్ రాజేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. విద్యార్థులు ఏదశలోనైనా రాణించాలంటే సంకల్పం ఉన్న విద్యార్థులను దిశానిర్దేశంతో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యం కూడా ఎంతో అవసరమన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు.బి. దేశాయ్ మాట్లాడుతూ లక్ష్యాలను నిర్దేశించడం, ఎడతెగని కృషి, అంకితభావం, దృఢసంకల్పంతో విద్యార్థులు తమ కేరీర్‌లో ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలో సూచనలు చేశారు. వైస్ ఛాన్సలర్ రామచంద్రం మాట్లాడుతూ చాలా కీలకమైన లోపాలను ఆలోచించి నిర్ణయం తీసుకునేలా విద్యార్థులు తమకు తాముగా పరిపూర్ణం అయ్యే వరకు వారికి సూచనలు చేస్తూనే ఉండాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సమీన్ ఫాతిమా మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞాపకశక్తితో పరిపూర్ణత చెంది రాణించాలన్నారు. నూతన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో సీఈఓ నీలిమా, డీన్‌లు ఎం. ముత్తారెడ్డి, కె. సుధీర్‌రెడ్డి, వి. విజయకుమార్, జి. విష్ణుమూర్తి, వసూధ బక్షి, వి. శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఎం. వెంకటరమణ, అనురాగ్ పల్లా, కె. మమత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీర్స్‌డే వేడుకలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పద్మజ

(ప్రభన్యూస్ ప్రతినిధి, రంగారెడ్డి) :ప్రఖ్యాత సివిల్ ఇంజనీర్, స్టేట్స్‌మెన్, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా విద్యాజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఇ. సాయిబాబారెడ్డి, విజెఐటీ డైరెక్టర్, డాక్టర్ ఏ. పద్మజ, ప్రిన్సిపాల్ ఇఆర్. జి. వేణు, టెరిటరీ మేనేజర్, అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ హైదరాబాద్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడు ఇండియాన్ కాంక్రీట్ ఇన్సిట్యూట్, హైదరాబాద్ చాపర్ ఈ వెంట్ కో- ఆర్డీనేటర్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్. పల్లవి బద్రీ, వెంకటాచలం, సీనియర్ అడ్మినిసేటివ్ అధికారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఇంటర్ డిసిప్లినరీ కోర్సులు ప్రోషహించడం ద్వారా విద్యార్థులు పరిశ్రమలకు అణుగునంగా తయారువు తారని తెలిపారు. ఇంజనీర్లకు ప్రాక్టికల్ ఫీల్డ్ నాలెడ్జ్, నిజమైన సమస్యల పరిష్కారంలో దానికి అన్వయం చాలా కీలకమని వెల్లడించారు. ఇంజనీర్స్‌డే సందర్భంగా పోస్టర్, పేపర్ ప్రెజెంటేషన్ లు, వినూత్న ఆలోచన ప్రదర్శనలు, సమస్య పరిష్కార క్విజ్ ఈవెంట్‌లు నిర్వహించారు.

# విద్యార్థులకు నులిపురుగుల మందులు వేసిన

## మున్సిపల్ చైర్మెన్‌లు పావనియాదవ్, కొండల్‌రెడ్డి

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15 (ప్రభన్యూస్) : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్స్ పరిధుల లోని పాఠశాలలలో మున్సిపల్ చైర్మెన్‌లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి విద్యార్థులకు నులిపురుగుల మందులను వేయడంతో పాటు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అపరిశుభ్రత వల్లే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయని తెలిపారు. చేతి గోళ్లను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలు శుభ్రంగా లేకపోవడం కలుషిత ఆమారం వల్ల ఇవి సంక్రమిస్తాయని తెలియజేశారు. బహిరంగ ప్రదేవాలలో మల విసర్జన చేయటం వల్లకాడా నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి హానీ కలిగిస్తాయన్నారు. పిల్లల చేతివేళ్ల గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలని, వాటిలో మట్టి చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్‌లు వసంత, సురేష్, వైస్ చైర్మెన్ పలుగుల మాదవరెడ్డి, డాక్టర్ యాదగిరి, నాయకులు సిరాజ్, ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో విద్యార్థులకు నులిపురుగుల మందులు వేస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్



అన్నోజీగూడలో విదార్థులకు నులిపురుగుల మందులను వేస్తున్న చైర్మెన్ కొండల్‌రెడ్డి

# తహశీల్దార్‌ను సన్మానించిన లీగల్ సెల్ అధ్యక్షుడు

(ప్రభన్యూస్ ప్రతినిధి, రంగారెడ్డి ) : నూతనంగా శంషాబాద్ మండల తహశీల్దార్ శ్రీని వాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా శంషాబాద్ మండల టీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు రావాగల్ల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి శాలువతో ఘనంగా సన్మించారు. మండల డిప్యూటి తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ మండలం నూతన తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న లీగల్ సెల్ అధ్యక్షుడు వెంకటేష్

# సంస్కృతి ఫార్మసీ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 15 (ప్రభన్యూస్) : ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఫార్మసీ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో ముఖ్యఅతిథిగా ఫార్మర్ డైరెక్టర్ నైపర్ మొహాలీ డాక్టర్ రఘురాంరావు పాల్గొన్నారు. ఫార్మసీ వృత్తి ప్రాముఖ్యతను, కరోనా సమయంలో ఫిర్మసిటికల్ కంపెనీలు పని చేసిన తీరును వివరించడం జరిగింది. పట్టభద్రులు ఎటువంటి వాటిలో ప్రావీణ్యతను పెంచుకోవాలో సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు వారి వృత్తిని విజయవంతంగా ఎలా మార్చుకోవాలో అవసరమైన మార్గాన్ని చూపించడం జరిగింది. కళాశాల చైర్మెన్ ఏ.వీ. రమణారెడ్డి, సెక్రటరీ ఎం. రాజేంద్రకృష్ణ, డైరెక్టర్ మల్లాడి రమాకాంత్‌రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అరవింద్‌రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఫార్మర్ డైరెక్టర్ డాక్టర్ రఘురాంరావు

# వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

(ప్రభన్యూస్ ప్రతినిధి, రంగారెడ్డి) : వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని తొల్కట్ట గ్రామ ఉపసర్పంచ్ బొక్క రవీందర్‌రెడ్డి తెలిపారు. 53వ రోజు నివరధిక సమ్మె చేస్తున్న మొయినాబాద్ వీఆర్‌ఏలకు గురువారం ఆయన సంఘిభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. వీఆర్‌ఏల హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ఉప సర్పంచ్ బొక్క రవీందర్‌రెడ్డి